క్లుప్తంగా

టంగుటూరి అంజయ్య సేవలు ఎనలేనివి



ముషీరాబాద్: ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్ అన్నారు. గురువారం టి.అంజయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆరు అణాల కూలీగా పని చేసిన ఒక వ్యక్తి ముఖ్యమంత్రి కాగలడని నిరూపించిన వ్యక్తి టి.అంజయ్య అన్నారు. ఆయన హయాంలోనే గ్రామ సర్పంచ్‌లకు ఎన్నికలు నిర్వహించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారన్నారు. నియోజకవర్గంలో అనేక బస్తీలు, కార్మిక వాడలను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.ఎన్.కేశవ్, చారీ, నాగేంద్రప్రసాద్, పుట్ట రమేష్, నరేష్, రాకేష్, సోహెల్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కుల వ్యవస్థ నిర్మూలనతోనే సమసమాజ స్థాపన

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: కుల వ్యవస్థ నిర్మూలనతోనే సామాజిక న్యాయం, సమ సమాజ స్థాపన సాధ్యమని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. గురువారం రాత్రి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టీపీఎస్‌కె, ఎస్వీకే సంయుక్త ఆధ్వర్యంలో మతోన్మాది పరమహంస ఆచార్యుల వ్యాఖ్యలను ఖండిస్తూ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నేటికి కులవ్యవస్థ, అంటరానితనం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక చోట్ల కుల దురహంకార హత్యలు జరుగుతున్నాయన్నారు. బ్రాహ్మణీయ, మనువాద, సనాతనవాదాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్వీకే కార్యదర్శి ఎస్.వినయ్ కుమార్. టీపీఎస్‌కే కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు, జి.రాములు, టి.రమేష్, బొజ్జ భిక్షమయ్య పాల్గొన్నారు.

ముఠా గోపాల్‌ను మళ్లీ గెలిపించుకుందాం

హిమాయత్‌నగర్: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మళ్లీ గెలిపించుకుందామని బంగారు తెలంగాణ(గృహకల్ప) మార్కెట్ వేదిక, ముషీరాబాద్ బస్తీ సంక్షేమ సంఘం, ముషీరాబాద్ తెరాస ట్రేడ్ సెల్ అసోసియేషన్ నేతలు అన్నారు. మూడోసారి ముఠాగోపాల్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించినందుకుగాను గురువారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు సుబ్బారావు, జనార్దన్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో విడతల వారీగా కేటాయించిన అద్దె షాపులు నిర్వహణలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచనలతో ముందుకెళ్తున్నామన్నారు. ఆయన తమ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉంటూ ఎన్నో సలహాలు, సూచనలు ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో ట్రేడ్ సెల్ నాయకులు ఆల పురుషోత్తం, సుందర్‌రావు, బిక్షపతి, జాఫరూల్లా, వాసుదేవ్, గణేష్, హరినాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

ముషీరాబాద్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి విడత జోడో యాత్ర కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగా అక్టోబర్ 2 నుంచి ప్రారంభం కానున్న రెండవ విడత జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తుందని ఏఐసీసీ ఫిషర్‌మెన్ కమిటీ కార్యదర్శి బిజ్జి శత్రు అన్నారు. మొదటి విడత జోడో యాత్రకు ఒక సంవత్సరం పూర్తయి సందర్భంగా ముషీరాబాద్ రెయిన్‌బో హోమ్‌లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ప్రాంతాల వారీగా, మతాల వారీగా విడదీసి వర్గ వైషమ్యాలను రెచ్చగొడుతున్న బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు.

ఘనంగా టైగర్ నరేంద్ర జయంతి



చిక్కడపల్లి: మాజీ మంత్రి టైగర్ నరేంద్ర జయంతిని గురువారం గాంధీనగర్ డివిజన్ పద్మశాలి సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. బీజేవైఎం నగర మాజీ అధ్యక్షుడు ఎ.వినయ్‌కుమార్ నరేంద్ర చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ సంఘం అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్‌రావు, పాపయ్య , కృష్ణంరాజు, వెంకటేష్, బాల్‌రాజ్, వజ్రేష్, వెంకటేష్, కెప్టెన్ శ్రీనివాస్, కృష్ణప్రసాద్, అనిల్‌కుమార్, ఊర్మిళ, రామ్, ప్రభాకర్, భిక్షపతి, సత్యనారాయణ, సదానందం తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా.. ముకుందా.. మురారి





- శివంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ డీజీపీ హెచ్‌జే దొర
- కుసుమ హరనాథ ఆశ్రమంలో భగవద్గీత పారాయణ

నల్లకుంట: శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్స్ హిమాయత్ నగర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం నల్లకుంట ప్రశాంతినగర్‌లోని శివం మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుడు, భగవాన్ శ్రీ సత్య సాయిబాబాకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన రాధా గోపాలం నృత్య నాటిక ఆహుతులను ఆకట్టుకుంది. వేడుకల్లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ప్రతినిధులు బ్రహ్మానందం, రామకృష్ణ, సత్యభామ, కె. అరుణ, కె. సాయి, రాధ, పాండురంగా రావు, లలిత, మురళీ, సాయి, రోహిణి, మల్లేశ్వరి, రవికిరణ్, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పారాయణ..

టీఆర్టీ కాలనీలోని శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా భగవద్గీత పారాయణ చేశారు

రామాలయంలో..

న్యూనల్లకుంటలోని శ్రీసీతారామాంజనేయ సరస్వతీ ఆలయ ప్రాంగణంలోని శ్రీ కృష్ణ మందిరంలో రాధా కృష్ణులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గీతాపారాయణ చేశారు.

అంబర్‌పేటలో..

అంబర్‌పేట: అంబర్‌పేట నియోజకవర్గ పరిధిలో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. పటేల్‌నగర్‌లో అంబర్‌పేట యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మల్లేష్ యాదవ్, దయాకర్ యాదవ్, మల్లిఖార్జున్ యాదవ్, మాజీ కార్పొరేటర్ పులి జగన్, బీజేపీ నాయకులు ఆనంద్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు లవంగం ఆంజనేయులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు.



శివం మందిరంలో పూజల్లో పాల్గొన్న విశ్రాంత డీజీపీ హెచ్‌జే దొర

తెలంగాణ యాదవసేన ఆధ్వర్యంలో..

చిక్కడపల్లి: తెలంగాణ యాదవసేన రాష్ట్ర, నగర కమిటీల ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్ , టీపీసీసీ వర్కింగ్ అధ్యక్షుడు ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి నాగేశ్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అనిల్‌యాదవ్, బీజేపీ నేత వినయ్‌కుమార్, యాదవ సేన రాష్ట్ర నాయకులు బోయిని కిషన్‌యాదవ్, మెరుగుశ్రీనివాస్‌యాదవ్, గుండెల్లి రవీందర్, మల్లేష్, నీలం శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామ్ మందిర్‌లో..

కాచిగూడ: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని గురువారం కాచిగూడలోని శ్రీ శ్యామ్ మందిర్ భక్తులతో కిటకిటలాడింది. ఆలయంలో రాధామాధవుల విగ్రహాల వద్ద వందలాది మంది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుడిని ఊయలలో వేసి పాటలు పాడి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. పలువురు చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో రాధామాధవులను దర్శించుకోవడం విశేషంగా ఆకట్టుకుంది. శ్యామ్ మందిర్ సేవా సమితి ప్రతినిధులు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ దిడ్డి రాంబాబు, బీఆర్‌ఎస్ నేతలు దాత్రిక్ నాగేందర్ బాబ్జీ, కె.సదానంద్, బీజేపీ నేతలు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, సుభాష్ పటేల్, ఎం.నర్సింగ్‌రావు, యశ్వంత్, ఎస్ఎస్ రాము, బి.భీమ్‌రాజ్, ప్రతిభ, మల్లికార్జున్, సూరి, రవియాదవ్, రామకృష్ణ పాల్గొన్నారు.



కుసుమ హరనాథ ఆశ్రమంలో..







కుసుమ హరనాథ ఆశ్రమంలో భగవద్గీత పారాయణ చేస్తున్న భక్తులు



పటేల్‌నగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



గోల్నాకలో ట్విన్‌సిటీస్ స్కూల్‌లో..





వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్‌రావు తదితరులు



శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్



శ్యామ్‌మందిర్‌లో కృష్ణాష్టమి వేడుకలు



న్యూ రామాలయం ప్రాంగణంలో..



లక్ష్మీగణపతి ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



దోమలగూడ హనుమాన్ దేవాలయంలో వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు

గోషామహల్ టికెట్ మున్నూరు కాపులకు కేటాయించాలి

కాచిగూడ: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్‌ఎస్ టికెట్ మున్నూరు కాపు సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమ నేత ఆర్.వి.మహేందర్ కుమార్‌కు కేటాయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. గురువారం నారాయణగూడ లోని మున్నూరుకాపు సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోషామహల్ సీటు మున్నూరుకాపులకు కేటాయిస్తే తామే అభ్యర్థిని గెలిపించుకుంటామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సానుకూలంగా స్పందించి మున్నూరు కాపులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈనెల 16న బేగంపేట టూరిజం ప్లాజాలో నిర్వహించనునకన జనరల్ బాడీ సమావేశంలో చర్చించి తీర్మానించనున్నట్లు తెలిపారు. ఈ విషయమై త్వరలోనే ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. రూ.5వేల కోట్లతో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 33 జిల్లాల్లో విద్యార్థి వసతి గృహం కోసం ఒక్కో ఎకరం స్థలం, రూ. 2కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కోకాపేటలో కేటాయించిన ఐదు ఎకరాలు, రూ.5కోట్లు సరిపోవని, మరో రూ.25 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. కాచిగూడలోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన 22 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ప్రధాన రాజకీయ పార్టీలను ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఆర్.వి.మహేందర్ కుమార్, కాసాల వెంకటేశ్వర్లు, తేళ్ల హరికృష్ణ, తోట శ్రావణ్, బత్తుల శ్రీనివాస్, బాలకృష్ణ, రాజబాబు పాల్గొన్నారు.

సుభాష్ చందర్ సేవలు ఎనలేనివి

నల్లకుంట: బీజేపీ పార్టీ బలోపేతానికి దివంగత ఎస్. సుభాష్ చందర్ చేసిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. సుభాష్ చందర్ 13వ వర్ధంతిని గురువారం నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా వద్ద బీజేపీ నల్లకుంట డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతం రావు, స్థానిక కార్పొరేటర్ వై. అమృత హాజరైన దివంగత నేత చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు వనం రమేష్, కార్యదర్శి నాయిని బుచ్చి రెడ్డి, నియోజక వర్గం కన్వీనర్ శ్యామ్‌రాజ్, బీజేవైఎం నాయకుడు ఎస్. రామ్‌జగదీష్ ముదిరాజ్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రమణా నాయుడు తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చందర్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న గౌతం రావు తదితరులు

రహదారుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అంబర్‌పేట: నియోజకవర్గ పరిదిలో రహదారుల సమగ్ర అభివృద్ధికి రూ. కోట్లు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. గురువారం అంబర్‌పేట డివిజన్ మున్సిపల్ కాలనీలో రూ.72 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గల్లీలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని దశలవారీగా పూర్తి చేస్తున్నామన్నారు. రోడ్లతో పాటు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు పార్కులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



మున్సిపల్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్

రెయిన్ కోట్ పంపిణీ......

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే, కార్పొరేటర్లు కలిసి రెయిన్ కోట్‌లను అందించారు.

పారిశుద్ధ్య సిబ్బందికి రెయిన్ కోట్‌ల పంపిణీ

అంబర్‌పేట: డివిజన్‌లో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మవెంకట్‌రెడ్డి తెలిపారు. గురువారం డివిజన్‌లోని రామకృష్ణనగర్ పార్కులో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య విభాగం ఎస్ఎఫ్ఏ, చెత్త సేకరించే కార్మికులకు కార్పొరేటర్ రేయిన్‌కోట్‌లను అందించారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా ఉంటేనే ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఇంటింటికి చెత్త సేకరించే కార్మికులకు చెత్తను అందించి పారిశుద్ధ్య నిర్వహణకు సహకరించాలని ప్రజలను కోరారు. బీజేపీ నాయకులు చుక్క జగన్, గోవర్ధన్‌రెడ్డి, పారిశుద్ధ్య విభాగం సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు



శుభాకాంక్షలు తెలుపుతున్న సీఎం కేసీఆర్



శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొండపల్లి సాయిప్రసన్న, డాక్టర్ విజయలక్ష్మి తదితరులు

ముషీరాబాద్: ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదిన వేడుకలు గురువారం నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముఠా గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాన్ని పంపించడంతో పాటు క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన ముఠా గోపాల్‌ను ఆశీర్వదించారు. మంత్రి కేటీఆర్ ముఠా గోపాల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అడిక్‌మెట్ డివిజన్‌లో సయ్యద్ అస్లాం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బల్లా శ్రీనివాస్‌రెడ్డి రెయిన్‌బో హోమ్‌లో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రాంనగర్ డివిజన్‌లోని దయార మార్కెట్‌లో లింగాల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కళిష్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో ముఠా జైసింహ, సుధాకర్‌గుప్తా, ముచ్చకుర్తి ప్రభాకర్, వై.శ్రీనివాస్, కొండపల్లి మాధవ్, వల్లాల శ్రీనివాస్, శివముదిరాజ్, నర్సింగ్ ప్రసాద్, ఆర్.మోజెస్, రాకేష్, బింగి నవీన్, మాజీ కార్పొరేటర్ ముఠా పద్మనరేష్, ముకుందరెడ్డి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



లింగాల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉదయనిధి స్టాలిన్‌పై చర్యలు తీసుకోవాలి

కాచిగూడ: సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తనయుడు, రాష్ట్ర క్రీడా, యువజన శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై కఠిన తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సిటి సైబర్ క్రైమ్ ఏసీపీ శివమారుతిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కాచిగూడలోని భజరంగ్ సేన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలను కించపరిచిన ఉదయనిధి స్టాలిన్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని వివాదదాస్పద వ్యాఖ్యలు చేసిన ఉదయనిధిని తక్షణమే బర్తరఫ్ చేయాలన్నారు. సనాతన ధర్మాన్ని కరోనాతో పోల్చడం దారుణమని, దీనికి సీఎం స్టాలిన్ నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో భజరంగ్ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రజని, నేతలు నందకిషోర్ అగర్వాల్, సూర్య శుక్లా, మనోజ్, నరేష్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సమష్టి కృషితోనే కాంగ్రెస్‌కు పూర్వ వైభవం



కాంగ్రెస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు

ముషీరాబాద్: నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేసి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తేవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ ఎంపీ ఎం అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారం కట్టబెట్టాలన్నారు. గురువారం కవాడిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోతురాజు భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవాడి గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ యూత్ విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం. అనిల్ కుమార్ యాదవ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజన్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌కు కాకుండా మాయమాటలు చెప్పిన బీఆర్‌ఎస్ పార్టీకి 10 ఏళ్లు అవకాశం కల్పించిన ప్రజలు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంటులో నిరంతరం పోరాటం చేసిన కాంగ్రెస్‌కు రాబోయే ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు చెక్కు చెదరలేదని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తేవాలన్నారు. కార్యక్రమంలో కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు భాస్కర్, ముషీరాబాద్ నియోజవకర్గం యువజన విభాగం అధ్యక్షుడు సంగపాక వెంకట్, కాంగ్రెస్ నగర నాయకుడు పి. లక్ష్మణ్, రమేష్, సూర్య చంద్రశేఖర్, శ్రీరాముల యాదగిరి, కే ఆర్. కె ప్రసాద్, మల్లేష్‌యాదవ్, పెండ్యం శ్రీనివాస్ యాదవ్, గుర్రం శంకర్, మేడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ముషీరాబాద్: కవాడిగూడ డివిజన్ పరిధిలోని ఇందిరాపార్కు చౌరస్తా, లోయర్ ట్యాంక్‌బండ్, ఎంఆర్‌వో ఆఫీస్ చౌరస్తా, అశోక్‌నగర్ చౌరస్తాల్లో పది రోజులుగా వాహన దారులు స్థానికులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ, చిక్కడపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వెంకటేష్, యువ నాయకులు వినయ్ కుమార్, కవాడిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షులు మహేందర్‌బాబు, పరిమళ్‌కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

